క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహానికి నిప్పంటించడం సిగ్గుచేటు


టంగుటూరులో సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

టంగుటూరు: డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి నిప్పంటిచ్చి తగలబెట్టడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్‌బాబు అన్నారు. శుక్రవారం టంగుటూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో గుర్తు తెలియని దుండగులు అంబేడ్కర్ విగ్రహానికి నిప్పుపెట్టడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచాలి

కనిగిరిరూరల్: విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్యా బోధన ఉండాలని డిప్యూటీ డీఈవో మావిళ్ల పల్లి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని లింగారెడ్డిపల్లి, మాచవరం, చాకిరాల ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ మధ్యాహ్న భోజన పథకం అమలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఉపాధ్యాయుల అసెస్‌మెంట్ రికార్డులు, విద్యార్థుల ప్రగతి, కెరీర్ గైడెన్స్‌లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డన్‌ను డిప్యూటీ డీఈఓ పరిశీలించి, పాఠశాల హెచ్‌ఎంను, ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో మొక్కల పెంపకం, పాఠశాలలో పండించిన కూరగాయలను, ఆకు కూరలను మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించడాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈఓలు దేవిరెడ్డి రామిరెడ్డి, రాజాల కొండారెడ్డి, రాచమడుగు శ్రీనివాసచారి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

టంగుటూరు: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమల్లేశ్వరరావు అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై శుక్రవారం కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. టంగుటూరు పరిసరాలల్లో, టోల్ ప్లాజా సమీపంలోని పంట పొలాల్లో జామాయిల్ చెట్లు, వేప చెట్ల కింద కూర్చొని మద్యం తాగి బాటిల్లు ధ్వంసం చేస్తున్నారన్నారు సీఐ హాజరత్తయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ నాగమల్లేశ్వరరావు మద్యం తాగుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి చేత ఆ పరిసరాలను శుభ్రం చేయించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా మహబూబ్ సుభాని గంధ మహోత్సవం

కనిగిరిరూరల్: హజరత్ మహబూబ్ సుభాని గంధం (ఉరుసు) మహోత్సవంను శుక్రవారం రాత్రి కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. మహబూబ్ సుభాని ఉరుసు సందర్భంగా స్థానిక 19వ వార్డులోని దొరువు బజార్‌లో గల హజరత్ వారి దర్గాను విద్యుత్ దీప, పూల అలంకరణలతో బహు సుందరంగా తీర్చిదిద్దారు. మొక్కులు ఉన్న వారు హజరత్ వారి దర్గాను సందర్శించి, పూజా వస్త్రం, నైవేద్యాన్ని సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు.



ప్రత్యేక అలంకరణలో వల్లూరమ్మతల్లి


కే.ఉప్పలపాడులో రాజరాజేశ్వరిగా భ్రమరాంబికాదేవి


నాగిరెడ్డిపాలెంలో రాజరాజేశ్వరీదేవి అలంకరణలో అమ్మవారు


కామేపల్లిలో అలంకరణలో పోలేరమ్మతల్లి


ముప్పళ్లపాడులో త్రిపురసుందరిదేవిగా అమ్మవారు


భైరవకోనలో త్రిముఖ దుర్గాదేవి మూల విగ్రహమూర్తి

రాజరాజేశ్వరిదేవి.. నమోస్తుతే !

- భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

కొండపి/పొన్నలూరు/టంగుటూరు/జరుగుమల్లి(సింగరాయకొండ)/సింగరాయకొండ: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో గురువారం సాయత్రం శమీ దర్శన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. విజయానికి, సకల శుభాలకు చిహ్నమైన శమీ వృక్షాన్ని విజయదశమి రోజు దర్శించటం శుభప్రదమని భక్తుల విశ్వాసం. శరన్నవరాత్రి ఉత్సవాల్లో చివరిరోజు అమ్మవారు శ్రీరాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పరమ శాంతస్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ ఒక చేతిలో చెరుకుగడ, మరో చేతిలో అభయముద్రతో భక్తులకు దర్శనమిచింది.

☛ కొండపి మండలంలోని కే ఉప్పలపాడు శివాలయంలో భ్రమరాంబికా దేవి రాజరాజేశ్వరిదేవిగా దర్శనం ఇచ్చింది. అర్చకుడు రాఘవేంద్రశర్మ అమ్మవారిని రంగురంగుల పూలమాలలతో విశేషంగా అలంకరించారు. నేతివారిపాలెంలో కేరళ కళాకారుల నృత్యం, పెద్ద కండ్లగుంట గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాటం భారీ ఆకట్టుకుంది. అనంతరం 2 వేల మందికి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

☛ పొన్నలూరులోని రామాలయం, అంకమ్మతల్లి గుడి, నాగిరెడ్డిపాలెం పోలేరమ్మతల్లి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం నుంచే భక్తులు నూతన వస్త్రాలు ధరించి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.


కనిగిరిలో దత్తపీఠంలో ప్రత్యేక పూజలు


పామూరులో బాబా ఆలయంలో మహా సమాధి కార్యక్రమంలో భక్తులు

☛ సింగరాయకొండ మండల కేంద్రంలోని షిరిడి సాయి మందిర్‌లో దసరా పర్వదినం సందర్భంగా ఏఎస్పీ కొల్లూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని, పేదలకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ఫించన్ అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు కొల్లూరి సత్యనారాయణ వివరించారు. జరుగుమల్లి మండలం కామేపల్లిలోని పోలేరమ్మతల్లి దేవస్థానంలో విజయదశమి పర్వదినం ఘనంగా నిర్వహించారు.

☛ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు, తులసి పూజలు, కుంకుమ పూజలను ప్రధాన అర్చకుడు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకుడు ఉమాశంకర్ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రమేష్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. టంగుటూరు పోలీసు స్టేషన్‌లో ఎస్సై నాగమల్లేశ్వరరావు సిబ్బందితో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆయుధ పూజ నిర్వహించారు.

వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం..

పామూరు/సీఎస్‌పురం(పామూరు)/పీసీపల్లి/హనుమంతునిపాడు/కనిగిరిరూరల్: దేవి శరన్నవ రాత్రులు గురువారంతో అత్యంత వైభవంగా ముగిశాయి. విజయ దశమి సందర్భంగా వివిధ ఆలయాల్లో దర్శనమిచ్చిన దేవతా మూర్తులకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం, శివనగర్ కాలనీలోని దత్త పీఠం, కేటీఆర్ స్కూల్ ప్రాంగణంలో గల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అమ్మవారికి విశిష్ట పూజా కార్యక్రమాలు జరిగాయి. స్థానిక షిరిడి సాయిబాబా దేవస్థానంలో విజయ దశమి సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పరపు సత్యాలు ఆధ్వర్యంలో విశిష్ట పూజలు జరిగాయి. సాయిబాబా 107వ మహాసమాధి (పుణ్యతిథి) కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పిప్పళ్ల ప్రసాద్ నిర్వహించిన సాయిగాన లహరి భక్తులను ఆకట్టుకుంది.

☛ పామూరులోని వల్లీసమేత భుజంగేశ్వరస్వామి ఆలయంలో పార్వతి అమ్మవారి గ్రామోత్సవం ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో బాబా మహాసమాధి కార్యక్రమం ఆలయ చైర్మన్‌లు పబ్బతి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

☛ హనుమంతునిపాడు పోలీసు స్టేషన్‌లో దసరా పండుగ సందర్భం పోలీసులు ఆయుధ పూజను నిర్వహించారు. ఎస్సై ఎం.మాధవరావు, పోలీసు సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ముప్పాళ్లపాడు గ్రామంలో త్రిపుర సుందరి సంగమేశ్వర ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా దర్శనం ఇచ్చారు.

☛ ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోన, అయ్యలూరి వారిపల్లె క్షేత్రాల్లో గ్రామోత్సవం, వసంతోత్సవం, ఊంజల్‌సేవలతో నవరాత్రులు ముగిశాయి. ఈసందర్భంగా భైరకోనలో ఈఓ వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యామ్‌సుందర్‌రాజుల ఆధ్వర్యంలో భక్తులకోసం విస్తృత ఏర్పాట్లుచేశారు. రాచూరి పెద్దమ్మ అమ్మవారు రాజరాజేశ్వరీదేవిగా దర్శనమీయగా, స్థానిక కామాక్షీస మేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి పల్లకిసేవ కన్నుల పండువగా నిర్వహించారు.


సీఎస్‌పురంలో కామాక్షీ అమ్మవారికి పల్లకి సేవ నిర్వహిస్తున్న మహిళలు

దగాకోరు ప్రభుత్వాన్ని సాగనంపుదాం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులు


లింగంగుంట్లలో కార్యకర్తలతో మాట్లాడుతున్న దద్దాల

- బాబు ష్యూరిటీ –మోసం గ్యారెంటీలో నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల ధ్వజం

వెలిగండ్ల(కనిగిరిరూరల్): వెన్నుపోటు, మోసం, బురిడి అన్ని కలిపితే కేరాఫ్ చంద్రబాబు అని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వెలిగండ్ల మండలం పందువ నాగులవరం పంచాయతిలో శుక్రవారం రాత్రి ×బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ¥ కార్యక్రమం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఎవరికి ఎటువంటి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి చంద్రబాబు చేసిన మోసాలను గురించి కరపత్రాలు పంచి ప్రజలకు వివరించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎలికా నారాయణ, కటికల వెంకటరత్నం, పల్నాటి భాస్కర్‌రెడ్డి, పొల్లా సుబ్రహ్మణ్యం, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కే రమణయ్య, మారం వెంకటేశ్వరరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, తాతపుడి సురేష్ బాబు, పాపబత్తుని నాగేశ్వరరావు, తాతపుడి నాని, తమ్మినేని శివరాంరెడ్డి, రంగయ్య, జయపాల్, బొబ్బా వెంకటరెడ్డి, నల్లబోతుల చెన్నకృష్ణయ్య, రవీంద్రారెడ్డి, చాలచోడా రెడ్డి, కమాల్‌వలి, సోమయ్య, తిరుపాలు, వేణుగోపాల్‌రెడ్డి, గోనా జేమ్స్, రాయల్ల బ్రహ్మం, అశోక్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎన్ అడివయ్య, కే పీరయ్య, సిద్ధయ్య, ఎస్ నారాయణరెడ్డి, బాలయ్య, ఈశ్వర్‌రెడ్డి, శ్యామల ప్రసాద్‌రెడ్డి, వెంకట నారాయణ, కేసరి వెంకటరెడ్డి, రామ్మోహన్, వెంకట్, కే పెద్దన్న, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా కార్యకర్తలు పనిచేయాలి..

హనుమంతునిపాడు: నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా సైనికుల్లా పని చేయాలని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధి లింగంగుంట్ల గ్రామంలో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. అనంతరం గ్రామంలో జరిగిన కేతిరెడ్డి బాలకోటిరెడ్డి, ఈశ్వరమ్మల కుమార్తె విజయలక్ష్మి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వాదించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, మండల బీసీ సంఘ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య, కార్యదర్శి కే వెంకటసాయ్య, వైఎస్ ఎంపీపీలు కొదమల బెంజిమెన్, రుద్రపాటిరాజు శోభలు, జిల్లా నాయకులు గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, వెలుగొండయ్య, కలికాయ నారాయణ, గుంటక రమణారెడ్డి, కులకూరి చిన్న, గుంటక పెద్దన్న, బూతపాటి దేవయ్య ,కె.బాలకొటిరెడ్డి, కోల మత్తయ్య, ఎం.రామిరెడ్డి, బి.బంగారయ్య, తరుపతయ్య, ఆవుల భాస్కర్ రెడ్డి, సైకం ఏడుకొండలు, సాల్మన్ రాజురు తదితరులున్నారు.

పొగాకు సరాసరి ధర కేజీ రూ. 226

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేలంలో పొగాకు కనిష్ట ధర కేజీ రూ.90 పలికిందని వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 1227 బేళ్లను వేలానికి తీసుకురాగా అందులో 1059 బేళ్లు కొనుగోలయ్యాయి.168 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.326, సరాసరి ధర కేజీ రూ 248.57 గా నమోదయింది. వేలంలో 19 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

టంగుటూరు: శుక్రవారం జరిగిన వేలంలో పొగాకు సరాసరి ధర కేజీ రూ. 226.32 అత్యధిక ధర పలికింది. కారుమంచి క్లస్టరు గ్రామాలకు చెందిన రైతులు 1187 బేళ్లలో 900 కొనుగోలు జరగగా, 287 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ట ధర రూ. 328 కాగా, కనిష్ట ధర రూ. 90 పలకగా, సరాసరి రూ. 226. 32 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 42 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

వృత్తి విద్యా కోర్సులు ప్రారంభం

పీసీపల్లి: మండల పరిధిలోని స్థానిక పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ విద్యార్థులు, ఐటీ/ఐటీఈఎస్, ఎలక్ట్రానిక్ ట్రేడ్ల, వృత్తి విద్యా కోర్సులలో భాగంగా పది రోజులపాటు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో ఆన్‌లైన్ సేవా సర్వీస్, బ్యాంకింగ్ సేవా సర్వీస్, వివిధ ఆన్లైన్ అప్లికేషన్‌ను అప్లై చేయడం, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవడం గురించి శిక్షణ ఇచ్చారు. ఒకేషనల్ ట్రైనర్స్ పల్నాటి నాగార్జున రెడ్డి, షేక్ మషీర విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ కో ఆర్డినేటర్ కిషోర్, హెచ్ఎం సుబ్బరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రావెల్ బస్సును ఢీకొన్న పాల ట్యాంకర్

సింగరాయకొండ: ప్రమాదవశాత్తు ప్రైవేట్ ట్రావెల్ బస్సును వెనకాల వస్తున్న పాల ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈఘటన గురువారం తెల్లవారు జామున మండల పరిధిలో విమానాల రన్‌వే పై కందుకూరు ఫ్లెట్లైవర్ వద్ద జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. నెల్లూరు వైపు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు జాతీయ రహదారిపై కందుకూరు ఫ్లెట్లైవర్ సమీపంలోకి రాగానే ముందస్తు హెచ్చరికలు లేకుండా నెమ్మదిగా రోడ్డుపై ఆగింది. ఈ సమయంలో వెనకాల వేగంగా వస్తున్న పాల ట్యాంకర్ అదుపు తప్పి బస్సు వెనకభాగాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సు వెనకభాగం, ట్యాంకర్ ముందు భాగం దెబ్బ తిన్నది. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బీ మహేంద్ర వివరించారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

సింగరాయకొండ: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రతకు సహకరించి స్వచ్ఛ సింగరాయకొండగా తీర్చిదిద్దడానికి సహకరించాలని గ్రామ సర్పంచ్ తాటిపర్తి వనజ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించి కార్మికులు చెత్త సేకరణ రిక్షాలు, తడిచెత్త పొడి చెత్త సేకరణ డబ్బాలు, శానిటరీ మెటీరియల్ అందజేశారు. పంచాయతీ కార్యదర్శి జగదీష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

అహింసా మార్గం దేశానికి దిక్సూచి

- ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

కనిగిరిరూరల్: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గురువారం స్థానిక రెవెన్యూ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సభలో దద్దాల మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా యువత ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, పార్టీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్, ఆవుల భాస్కర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, కటికల వెంకట రత్నం, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, ఆయిమల్ల నాగమణి, పార్టీ రాష్ట్ర,జిల్లా కార్యదర్శులు డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, దరిశి సుబ్రహ్మణ్యం, ద్రోణాదుల చెంచులు, రామనబోయిన శ్రీను, బచ్చు వెంగళరావు గుప్తా, సైకం ఏడుకొండలురెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, కంటు గురవయ్య, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి, పోలక సిద్ధారెడ్డి, వై దేవ రాజ్, చింతగుంట్ల కిషోర్, చింతలపూడి చెంచులు, బొట్టు శ్రీను, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సిగా కృష్ణారావు, పలుకూరి భాస్కర్, ఎస్కే ఖాదర్ జీలాని, ఎస్కే రహీం బాషా, మున్నా, ఎస్కే షకీలా, భారతీ, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

పామూరు: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయసాధన ప్రతి ఒక్కరి బాధ్యత అని వైఎస్సార్ సీపీ ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీట పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్‌చాంద్‌బాషాలు అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జే.గోవిందయ్య, యంఏటీ నాయబ్‌రసూల్, శ్రీరాం శ్రీను, తుపాకుల ఆంజనేయరెడ్డి, గడ్డం వెంకటనారాయణరెడ్డి, షేక్.నాగూర్ బాషా, షేక్.రసూల్, సుర్తినేని రమణయ్య, కోటపాటి రమణారెడ్డి, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, రసూల్‌ఖాన్, పాలేటి ప్రేమ్‌కుమార్, యాటా వీరాస్వామి, షేక్.కాలేషా, ఆలా సుబ్బరాయుడు పలువురు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో యువత నడవాలని కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారం మండలంలోని శీలంవారిపల్లె కదిరి బాబూరావు ఉద్యాన, వ్యవసాయ కళాశాలల్లో నిర్వహించారు. కార్యక్రమంలో నరేష్, మాధవ, ఖాసీంబాషా, కన్నయ్య, పవన్, వెంకటరామయ్య, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ, పార్టీ నేతలు

గాంధీజీకి నివాళులు..

కొండపి: గాంధీజీ చూపించిన అహింసాం మార్గం దేశానికి దిక్సూచి అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ వార్డు సచివాలయాల ద్వారా నిజం చేసి చూపించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోని నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓబుల్ రెడ్డి, నజీర్ రవీంద్రారెడ్డి, సుల్తాన్, మధు, రాఘవ, బాబు, బ్రహ్మయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిపూడి: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఎంపీడీఓ కార్యాలయం, బస్టాండ్ సెంటర్, సచివాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకా కోటిరెడ్డి, ఎంపీడీఓ జగదీష్, మర్రిపూడి సొసైటీ అధ్యక్షుడు వై శ్రీనివాసులు, ఎస్కే నాగూర్‌వలి, షకూర్, సారెడ్డి యోగిరెడ్డి, రాంబాబు, మోహన్‌రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


పామూరు వైఎస్సార్ భవన్‌లో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కొండపిలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ కోటేశ్వరరావు


మర్రిపూడిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కోటిరెడ్డి, నాయకులు

సెకండరీ గ్రేడ్ టీచర్లకు శిక్షణ

కనిగిరిరూరల్: మెగా డీఎస్సీ 2025లో ఎంపికైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఆల్ఫా పాలిటెక్నిక్, ఆల్ఫా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ తరగతులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. 10వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ ఎం శ్రీనివాసులరెడ్డి, ఎస్సీఈఆర్టీ నుంచి జిల్లా ఇన్‌చార్జి రవీంద్రబాబు, పరిశీలకులు సౌజన్య, పాపారాయుడు, కోర్స్ డైరెక్టర్లు ఉడుముల నారాయణరెడ్డి, అకాడమిక్ ఇన్‌చార్జి జీ సంజీవి, ఎంఈఓలు దేవిరెడ్డి రామిరెడ్డి, రాజాల కొండారెడ్డి, వై కరుణ కుమారి, ఆర్ శ్రీనివాసులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.